# నయా జోష్

- బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం
- ఆలోచింపజేసిన రామన్న స్పీచ్
- నినాదాలతో జైకొట్టిన కార్యకర్తలు
- సిరిసిల్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సక్సెస్
- భారీగా తరలివచ్చిన నాయకులు
- కేటీఆర్ దిశానిర్దేశంతో రెట్టించిన ఆనందం

బీఆర్ఎస్‌లో నయా జోష్ నెలకొన్నది. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పీచ్‌తో రెట్టించిన ఉత్సాహం కనిపించింది. 'మన పార్టీకి ఎలాంటి నష్టం జరుగలేదు. ఆగం కావద్దు. కారు 14 ఏండ్లు ఉద్యమంలో, పదేండ్లు అధికారంలో నడించింది. ప్రస్తుతం సర్వీసింగ్‌కు మాత్రమే వెళ్లింది. ఇది చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమే. మళ్లీ టాప్‌గేర్‌లో దూసుకువస్తుంది' అని వ్యాఖ్యానించడంతో కార్యకర్తలకు ధైర్యం నిండింది. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలు, ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నానని అనడంతో చప్పట్లతో సభాప్రాంగణం మార్మోగింది. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎంపీ ఎన్నికల్లో పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునివ్వడంతో చప్పట్లతో జై కొట్టింది.

– సిరిసిల్ల/ సిరిసిల్ల టౌన్, జనవరి 28



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సమావేశం విజయవంతమైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పీచ్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మధ్యాహ్నం 12:50 గంటలకు సిరిసిల్లకు చేరుకున్న కేటీఆర్, అక్కడే ఏర్పాటు చేసిన సభావేదికపై కార్యకర్తలు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కేటీఆర్ వాహనం నుంచి దిగగానే పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు ఆయనతో కరచాలనం చేయడానికి పోటీపడ్డారు. సభా వేదిక వరకు వెళ్లే దాకా సెల్ఫీలు దిగారు. అనంతరం వేదిక నుంచి కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో ఆచరించాల్సిన కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగానికి కార్యకర్తల నుంచి విశేష స్పందన వచ్చింది. అత్యధిక సభ్యత్వాలు కలిగిన బీఆర్ఎస్ రానున్న వరుస ఎన్నికల్లో విజయపథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. 'అధికారం పోయింది కానీ, పోరాటం ఆగదని, ఇపుడు మన పార్టీకి ఏం జరగలేదు. ఆగం కావద్దు' అంటూ చేసిన వ్యాఖ్యలతో కార్యకర్తల్లో ధైర్యం నిండింది. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలు, ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నా అనడంతో చప్పట్లతో సభా ప్రాంగణం మార్మోగింది. రాజకీయల్లో తాను ఉన్నన్ని రోజులు సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహిస్తానని, తాను సిరిసిల్లను విడిచిపెట్టి వేరే దగ్గర పోటీ చేస్తానని వస్తున్న వార్తలు నమ్మవద్దని ప్రకటించడంతో 'అందరూ జై కేటీఆర్' అని నినదించారు. తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన సిరిసిల్ల ప్రజలందరినీ, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ 14 ఎండ్లు ఉద్యమంలో, పదేండ్లు అధికారంలో నడించిందని, ప్రస్తుతం కారు సర్వీసింగ్‌కు మాత్రమే వెళ్లిందని, ఇది చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, మళ్లీ మనమే వస్తామని కార్యకర్తలకు భరోసా కల్పించారు. కేసీఆర్ పాలనలో దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా ఏమనుకుంటున్నారో..? మీ అందరికీ తెలుసునని, కరెంటు పోగానే కేసీఆర్ చెప్పింది నిజమైందని, కేసీఆర్ చెప్పినట్టు వినకపోతిమని అనుకుంటున్నారని వివరించడంతో నిజమేనని కార్యకర్తలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రీ బస్సును స్వాగతిస్తున్నామని, కానీ దీనివల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, బస్సుల సంఖ్య పెంచి, ఆటో డ్రైవర్ల ఉపాధికి ప్రభుత్వం ఆలోచించాలని అనడంతో 'అవునంటూ' మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతోనే ఓటమి చెందామని, ఈ ఫలితాలతో ఆగం కావద్దని, కార్యకర్తల, పార్టీ శ్రేణులు నిరాశ, నిస్పృహలకు గురికావద్దని హితబోధ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని అనుకోలేదని, అందుకోసమే అలవిగాని హామీలను ప్రకటించి ఆగమవుతున్నదని అనడంతో నిజమేనని అందరూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని సూచించారు. ప్రజల పక్షాన ప్రశ్నించే పదునైన గొంతుక కేసీఆర్‌కు తప్ప ప్రపంచంలో మరెవరికీ లేదనడంతో అందరూ కరతాళధ్వనులు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వంటి తీస్‌మార్ఖాన్లు ఎంతోమందిని కేసీఆర్ చూశారని అనడంతో అందరూ అందరూ జతకట్టారు. గులాబీజెండా లేకుంటే తెలంగాణ లేదని, కేసీఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి అని ప్రసంగించడంతో కార్యకర్తలు జై కేసీఆర్ అంటూ నినదించారు. త్వరలో జిల్లా కమిటీలను ప్రకటిస్తామని, పనిచేసే వారికి పార్టీ పదవులు ఇస్తామనడంతో చప్పట్లతో స్వాగతించారు. పత్రికల్లో మన వాదన వినిపించడానికి, అధికార ప్రతినిధులను నియమించుకుందామని ప్రజల పక్షాన గట్టిగా కొట్లాడుదామనే పిలుపునకు కార్యకర్తలు అంతా మద్దతు పలికారు. పార్టీని వీడిపోయే వారిని పోనివ్వండి.. పార్టీలో ఉన్న వారిని చురుగ్గా తయారు చేసుకుందామని అనడంతో సభా ప్రాంగణం కరతాళ ధ్వనులతో మార్మోగింది. 'ఎన్నికల్లో నా కోసం మీరు కష్టపడ్డారు గెలిపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ కోసం నేను కష్టపడుతానని ప్రకటించడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బండి సంజయ్ ధర్మం కోసం పని చేస్తున్నానని చెబుతున్న మాటలపై కేటీఆర్ ఛలోక్తులు విసిరారు. ధర్మం కోసం పనిచేస్తున్న బండి సంజయ్ ఆశ్రమాలకు, మఠాలకు వెళ్లాలని అనడంతో సభలో అంతా నవ్వుకున్నారు. పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన బండి సంజయ్ ప్రజల కోసం ఏం చేశారని..? ప్రశ్నించడంతో ఏం చేయలేదని ముక్తకంఠంతో చెప్పారు. కాంగ్రెస్, బీజేపీల అనైతిక పొత్తులను ప్రజలకు వివరించాలని కేటీఆర్ అనడంతో కార్యకర్తల నుంచి మంచి స్పందన కనిపించింది. కేటీఆర్ ప్రసంగం ఆద్యంతం పార్టీశ్రేణులను ఆకట్టుకున్నది. సమావేశానికి దాదాపుగా ఐదు వేల మంది కార్యకర్తలు హాజరయ్యారు. కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు తెలంగాణ భవన్‌లోనే భోజన వసతి కల్పించారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా భోజన వసతి ఏర్పాటు చేయడంతో ఒత్తిడి తగ్గింది. సభ మధ్యాహ్నం 2:45 గంటలకు ముగియడంతో కేటీఆర్ సిరిసిల్ల తెలంగాణభవన్‌లోనే భోజనం చేసిన అనంతరం వివిధ మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను తీసుకున్నారు



## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- దేవయ్య కుటుంబానికి రూ.2లక్షల బీమా చెక్కు అందించిన వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న

▲ బీఆర్ఎస్ కార్యకర్త దేవయ్య కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల రూరల్, జనవరి 28: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌కు చెందిన కార్యకర్త గొడిశెల దేవయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఆదివారం సిరిసిల్లలో జరిగిన పార్టీ సమావేశంలో రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో కలిసి అందించారు. కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామన్నకు దేవయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, సర్పంచ్ గొడిశెల నీరజ, ఎలయ్య, ఎంపీటీసీ పుర్మాణి కనకలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కర్నె బాలయ్య, మోతే మహేశ్, రాంరెడ్డి, తిరుపతి, మహేశ్, దేవయ్య, సురేశ్, బాబు ఉన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

- కండువా కప్పి ఆహ్వానించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల టౌన్, జనవరి 28: జిల్లా కేంద్రంలోని 37వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక తెలంగాణ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకుడు దిడ్డి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గాజుల ఎల్లయ్య, వేముల తిరుపతి, ఆకెన నాగరాజు, దుస్స రాంగోపాల్ బీఆర్ఎస్‌లో చేరగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు వేముల శ్రీనివాస్, కూరపాటి భూమేశ్, తదితరులు ఉన్నారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేతలు

**NOTICE**
**IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE AT : VEMULAWADA**
I.A. No. 188 OF 2022
IN
I.A No. 139 OF 2019
IN
O.S No. 12 OF 2016
Between:
Nandyadapu Anjaiah & Another ... Petitioner.1 & 2/ Pet-Defendant Nos 3 & 4
Versus
Lingampelli Laxmi (died) r/by her LRs ...Respondent Nos.2 to 4/Proposed Res-Plaintiffs
Versus
Marupaka Narsaiah & (3) Others ...Respondent Nos 5 to 7/Res-Defendants
To.
1. Lingampelli Kondaiah, S/o: late Narsaiah, Age 75 Yrs, Occ: Agriculture,
2. Lingampelii Mallesham, S/o: Kondaiah, Age:49 Yrs, Occ: Gulf employee.
3. Lingampelli Anjaiah: S/o: Kondaiah, Age:47 Yrs, Occ. Gulf employee,
All are R/o:H No:1-1, Mallaram Village locality of Vemulawada Town & Mandal of Rajanna Sircilla District. ...Respondent Nos. 2 to 4/Proposed Res-Plaintiffs
Whereas, Petitioner 1 & 2/Pet-Defendant Nos 3 & 4 have filed petition
Petition Under Section 5 of Limitation Act. against you
Take notice that the said petition is posted to 08.02.2024 for your counter and enquiry. In case of default the petition will be heard and determined in your absence.
//BY HON BLE COURT ORDER//
Sd/- **SUJEEVAN SANTI**
Advocate for the Petitioners Cell:9440060405

**NOTICE**
**IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE AT : VEMULAWADA**
I.A. No. 189 OF 2022
IN
I.A No. 139 OF 2019
IN
O.S No. 12 OF 2016
Between:
Nandyadapu Anjaiah & Another ... Petitioner.1 & 2/ Pet-Defendant Nos 3 & 4
Versus
Lingampelli Laxmi (died) r/by her LRs ...Respondent Nos.2 to 4/Proposed Res-Plaintiffs
Versus
Marupaka Narsaiah & (3) Others . ...Respondent Nos 5to 7/Res-Defendants
To.
4. Lingampelli Kondaiah, S/o: late Narsaiah, Age 75 Yrs, Occ: Agriculture,
5. Lingampelii Mallesham, S/o: Kondaiah, Age:49 Yrs, Occ: Gulf employee.
6. Lingampelli Anjalah: S/o: Kondaiah, Age:47 Yrs, Occ. Gulf employee,
All are R/o:H No:1-1, Mallaram Village locality of Vemulawada Town & Mandal of Rajanna Sircilla District. ...Respondent Nos. 2 to 4/Proposed Res-Plaintiffs
Whereas, Petitioner 1 & 2/Pet-Defendant Nos 3 & 4 have filed petition
Petition Under Order 22, Rule 3 (1) of C.P.C against you
Take notice that the said petition is posted to 08.02.2024 for your counter and enquiry. In case of default the petition will be heard and determined in your absence.
//BY HON BLE COURT ORDER//
Sd/- **SUJEEVAN SANTI**
Advocate for the Petitioners Cell:9440060405

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు
ఫోన్ చేయండి 1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## 'చెన్నాడి' సేవలు అభినందనీయం

- కోరెం గ్రామాభివృద్ధికి కృషి చేయడం సంతోషకరం
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- కోరెంలో జీపీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభం



కోరెంలో చెన్నాడి సుధాకర్‌రావు-వీణ దంపతులు నిర్మించిన పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

బోయినపల్లి, జనవరి 28: కోరెం గ్రామాభివృద్ధికి చెన్నాడి కుటుంబ సభ్యులు అందించిన సేవలు అభినందనీయమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. కోరెంలో చెన్నాడి కుటుంబం వారు సొంత ఖర్చులతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం, మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు-వీణ దంపతుల సొంత ఖర్చులతో కార్పొరేట్ సౌకర్యాలతో ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మించగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, చెన్నాడి కుటుంబ సభ్యులు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం సంతోషకరమన్నారు. వీరు ఈ గ్రామంతో పాటు మండలం నియోజక వర్గానికి సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. యువత విలువైన కాలాన్ని వృథా చేయవద్దని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం కోరెంలో కేడీసీసీ బ్యాంకు, కార్యాలయాన్ని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, సర్పంచ్ చెన్నాడి రాజ్యలక్ష్మి, కోరెం సింగిల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, వైద్యులు డా చెన్నాడి రవీందర్‌రావు, చెన్నాడి జగన్‌మోహన్‌రావు, ట్రాన్స్ రిటైర్డ్ సీఈ చెన్నాడి మదన్ మోహన్‌రావు, ఎంపీటీసీ డబ్బు మమత, ఉప సర్పంచ్ రోహిణి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, మాజీ ఎంపీపీలు సత్తినేని భాగ్యలత, సత్తినేని మాధవు, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి కృషి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కోనరావుపేట మండలంలో పర్యటన

కోనరావుపేట, జనవరి 28: గిరిజనుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గోవిందరావుపేట తండాలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి ప్రారంభించి, మాట్లాడారు. పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన తండాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, సర్పంచ్ గుగులోత్ రజిత, ఎంపీటీసీ యాస్మిన్‌పాషా, ఉపసర్పంచ్ ప్రకాశ్‌నాయక్, తదితరులు ఉన్నారు. అలాగే మామిడిపల్లి గ్రామ కమిటీ అధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించగా విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. శ్రీ సీతారామస్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.



కోనరావుపేట: గోవిందరావుపేట తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

### ప్రజాహిత పాలనే లక్ష్యం

రుద్రంగి, జనవరి 28: ప్రజాహిత పాలననే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ప్రజాప్రతినిధులతో కలిసి మండల కేంద్రంలో రెండు పల్లె దవాఖనలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనశాల, ఎస్సీ సంక్షేమ వసతిగృహంలో భోజనశాల, లైబ్రరీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్‌తోపాటు పాలకవర్గాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. ఇక్కడ ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ గంగారాం, ఎంపీడీవో శంకర్, ఏఈ మనోహర్, నాయకులు తర్రె మనోహర్, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, పల్లి గంగాధర్, గంగం మహేశ్, కేసీరెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, లచ్చిరెడ్డి, గుగ్గిళ్ల వెంకటేశం, ఇప్ప మహేశ్, పూదరి మహిపాల్ తదితరులు ఉన్నారు.


## విద్యార్థులకు టీషర్టులు అందజేత



విద్యార్థులకు టీ షర్టులు అందజేసిన సర్పంచ్ అమర్‌గౌడ్

ఇల్లంతకుంట, జనవరి 28: కందికట్కూర్‌లోని ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులకు సర్పంచ్ ముత్యం అమర్‌గౌడ్ ఆదివారం టీ షర్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. ఇక్కడ హెచ్ఎం శ్రీనివాస్‌గౌడ్, పీఈటీ సాబీర్, తదితరులు ఉన్నారు.

## జీపీకి వైకుంఠరథం బహూకరణ



వైకుంఠ రథాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

ఇల్లంతకుంట, జనవరి 28: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయానికి దాతలు అందించిన వైకుంఠ రథాన్ని సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ఆదివారం ప్రారంభించారు. ఇక్కడ ఉప సర్పంచ్ సాదుల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఆపదలో ఉన్నాం ఆదుకోరూ..

- క్యాన్సర్‌తో బాధపడుతున్న గీత కార్మికుడు
- దాతల సాయం కోసం ఎదురుచూపు



బాధితుడు అయోధ్యగౌడ్

ఎల్లారెడ్డిపేట, జనవరి 28: వెంకటాపూర్‌కు చెందిన జాగిరి అయోధ్యగౌడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం దాతలు సాయం చేయాలని వేడుకుంటున్నాడు. రెక్కాడితే గానీ పూట గడవని పరిస్థితి అయోధ్యగౌడ్‌ది. రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురి కాగా, సిరిసిల్లలో వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. వైద్యులు క్యాన్సర్ అని నిర్ధారించారు. చికిత్స కోసం రూ.4లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎవరైనా దాతలు సాయం చేయాలనుకుంటే ఫోన్‌పే నంబర్ (9581795771)కి పంపాలని కోరారు.

## అవిశ్వాసం.. అసత్య ప్రచారం



తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చక్రపాణి

- చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం అంటూ సోషల్ మీడియాలో వైరల్
- ఖండించిన బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, జనవరి 28: మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడుతున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వ్యక్తిగత కారణాలతో కొంతమంది కౌన్సిలర్లు హాజరు కాలేకపోయారని తెలిపారు. దీంతో సోషల్‌మీడియాతో పాటు పలు వేదికలలో చైర్‌పర్సన్‌పై 16మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెడుతున్నారంటూ తప్పుడు ప్రచారం జరిగిందన్నారు. మున్సిపల్ పాలకవర్గంలో 32మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్నారని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ సమక్షంలో 24మంది కౌన్సిలర్లు హాజరయ్యారని తెలిపారు. వ్యక్తిగత కారణలతో హాజరు కాని కౌన్సిలర్లు అవిశ్వాసం పెడుతున్నారంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. అవిశ్వాసం పెడుతున్నారంటూ జరిగిందంతా పూర్తిగా తప్పుడు సమాచారమేనని ఖండించారు. మున్సిపాలిటీలో మాకు పూర్తి మెజార్టీ ఉందని ప్రకటించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం అంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమన్నారు. వ్యక్తిగత కారణాలతో నలుగురు కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదని, దీంతో అవిశ్వాసం పెడుతున్నారంటూ ప్రచారం జరిగిందన్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పాలకవర్గానికి సంపూర్ణ మెజార్టీ ఉందన్నారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. సమావేశంలో సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, ఉపాధ్యక్షుడు సత్తార్, దార్ల సందీప్, అడ్డగట్ల మురళి, ఒగ్గు బాలరాజు, ఆకుల కృష్ణ, సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మనోహర్‌రెడ్డి పరామర్శ

వేములవాడ రూరల్, జనవరి 28: వేములవాడ రూరల్ మండలం బొల్లారం, లింగంపల్లి గ్రామాల్లో ఇటీవల పలువురు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. లింగంపల్లిలో సామ లచ్చిరెడ్డి, బొల్లారంలో తోకల కాశయ్య మృతి చెందగా, వారి కుటుంబ స భ్యులను ఓదార్చారు. ఆయన వెంట సర్పంచ్ సుద్దాల లచ్చయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, మా జీ సర్పంచ్ మల్లేశం, రణధీర్‌రెడ్డి, గోవర్ధన్, పరశురాములు, తిరుపతిరెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

## రాజన్నకు భక్తుల తాకిడి



ఆలయంలో భక్తులు

వేములవాడ టౌన్, జనవరి 28: ఎములాడ రాజన్న సన్నిధికి సమ్మక్క భక్తుల తాకిడి కనిపిస్తున్నది. మేడారం జాతర సమీపిస్తుండడంతో తొలిమొక్కులు చెల్లించుకొనేందుకు పెద్దసంఖ్యలో తరలి వస్తుండుగా రోజురోజుకూ రద్దీ పెరుగుతున్నది. ఆదివారం 45 వేల మందికిపైగా రావడంతో క్షేత్రం కిటకిటలాడింది. క్యూలైన్లలో నిలుచొని రాయేశుడిని దర్శించుకున్నారు. కోడె మొక్కును చెల్లించుకున్నారు. ఆలయ ఏఈవో ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ రోజు సుమారు రూ.24లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు.

## రాజన్న సన్నిధిలో హైకోర్టు జస్టిస్ శ్రీసుధ

వేములవాడ టౌన్, జనవరి 28: వేములవాడ రాజన్నను హైకోర్టు జస్టిస్ పీ శ్రీసుధ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వారు పోలీసు గౌరవవందనం స్వీకరించగా, స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అద్దాల మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ వారికి ప్రసాదం అందించారు. ఇక్కడ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, డీఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సీఐ కరుణాకర్, కోర్టు సూపరింటెండెంట్ అంజయ్య, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, అల్లి శంక ర్, ఇన్‌స్పెక్టర్ సంకెపల్లి పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



అద్దాల మండపంలో శ్రీసుధకు స్వామివారి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో

## • రాజన్న టెంపుల్ దాకా వెహికిల్స్



సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా రాజన్న సన్నిధికి భక్తులు పోటెత్తుతున్నారు. నిత్యం వేలాదిమంది తరలివస్తుండగా, రాజన్న ఆలయ ప్రధాన రహదారి నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా పార్కింగ్ వరకు వాహనాలు వెళ్తున్నాయి. వేలాదిగా తరలి వస్తున్న భక్తులు, వాహనాలతో పట్టణం కిక్కిరిసిపోతున్నది. రహదారులు చిన్నవి కావడం.. ఒక్కో సందర్భంలో నడవడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన ఆలయ పరిసరాల్లో వాహనాలను అనుమతించకుండా వన్ వే చేసి రద్దీని నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

– వేములవాడ, జనవరి 28

## బీఆర్ఎస్ సమావేశానికి భారీగా తరలిన శ్రేణులు

సిరిసిల్ల రూరల్, జనవరి 28: జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల నియోజవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి తంగళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు, ఉప సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు అవదూత మహేందర్, అర్కుటి మహేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.